RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 66 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 29 గురువారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## కర్ణాటక, తమిళనాడు, ఏపీలో ఐటీసీ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా కార్యక్రమం




సిరిసిల్ల / నగరనిజం: ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డవలప్మెంట్ సహకారంతో ఐటిసి లిమిటెడ్ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాంను విజయవంతంగా ముగించింది. ఈ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్ న్యూట్రిషన్ సైన్సెస్ లీడ్ డాక్టర్. అగాథ బెట్సీ,ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డవలప్ మెంట్ డైరెక్టర్ డాక్టర్. శంతను శర్మమాట్లాడుతూ అక్టోబర్ 2024లో ప్రారంభించబడిన ఈ కార్యక్రమం అయోడిన్ లోపం వలన కలిగే వ్యాధుల (ఐడీడీ)పై చైతన్యం కలిగించే లక్ష్యాన్ని కలిగి ఉందన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణాల్లోని 30 జిల్లాల్లో ఆరోగ్యకరమైన ఆహారపు పద్ధతులను గురించి ప్రచారం చేస్తోందన్నారు.కేవలం ఏడు నెలల స్వల్ప కాలంలో, కార్యక్రమం తన ప్రారంభపు లక్ష్యాన్ని అధిగమించిందని, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, యుక్త వయస్సు బాలికలు మరియు బాలురు సహా 7.5 లక్షల ప్రజల పై వినూత్నమైన మరియు పెద్ద ఎత్తున ప్రభావవంతమైన పద్ధతుల ద్వారా సానుకూలంగా ప్రభావం చూపించిందన్నారు. అయోడిన్ లోపం వలన కలిగే వ్యాధులు, అయోడిన్ ప్రయోజనాలు, ఇతర కీలకమైన సూక్ష్మ పోషకాలు, సమగ్రమైన పౌష్టికాహారం మరియు ఆరోగ్యకరమైన ఆహారపు పద్ధతుల గురించి విస్తృతంగా చైతన్యం కలిగించడానికి ఐటీసీ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం రూపొందించబడిందన్నారు. దీనిని అమలు చేయడంలో భాగంగా శాశ్వతంగా ప్రవర్తనలో మార్పు కలగడం మరియు ఆరోగ్య ఫలితాల గురించి సమాజాలు బాధ్యతవహించడం నిర్ధారించడానికి ఈ కార్యక్రమం సమాజంలో అవగాహన కలిగించడం, సాంస్కృతికపరమైన జోక్యాలు, సాంకేతిక ఆవిష్కరణ మరియు సామర్థ్య రూపకల్పనల మిశ్రమంతో దృఢంగా, పలు రకాల విధానాలతో రూపొందించబడిందన్నారు.పాఠశాలల్లో 48 స్మార్ట్ బోర్డ్స్ ఏర్పాటు చేయడంతో పాటు 42 వాల్ పెయింటింగ్స్, విద్యార్థులతో కూడిన 67 పాఠశాల అవగాహన సమావేశాలు నిర్వహించబడ్డాయని, పోషకాహారం పై డిజిటల్ అభ్యాసనలు ప్రారంభించబడ్డాయన్నారు. 33 సమావేశాల్లో 5,462 మంది ఫ్రంట్ లైన్ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వబడింది అన్నారు. అయోడిన్ మరియు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం గురించి ముందస్తుగా రికార్డ్ చేసిన ఆడియో సందేశాలు 48,000 మందిలో వ్యాప్తి చేయబడగా, షార్ట్ టెక్స్ట్ మెసేజ్లు 39,000 మందికి పైగా ప్రజలకు పంపించబడ్డాయని చెప్పారు.

## ఉపాధి కూలీల బకాయిలను విడుదల చేయాలి

- రోజువారి కూలి రూ.600 కు పెంచాలి
- 30న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి.జగన్
- నెర్రపల్లి, ముకునూరు గ్రామాల్లో కరపత్రాల విడుదల



ఇబ్రహీంపట్నం, మే 28 (నగరనిజం) : ఉపాధి హామీ కూలీల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు పి.జగన్ డిమాండ్ చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నెర్రపల్లి, ముకునూరు, రాయపోలు గ్రామాల్లో కలెక్టరేట్ ధర్నా కరపత్రాలను ఉపాధి కూలీలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.జగన్ మాట్లాడుతూ... కమ్యూనిస్ట్ పార్టీలు పోరాడి సాధించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వాలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించటం లేదన్నారు. కూలీలకు ఇవ్వాల్సిన గడ్డపార, రవాణా, నీటి చార్జీలను కూడా సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. క్రమంగా బడ్జెట్లో ఈ పథకానికి నిధులు కేటాయింపులు తగ్గిస్తుందన్నారు. ఉపాధి హామీ పథకం పరిరక్షణకు సీపీఎం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం ఈ పనిని ఎత్తివేయాలని చూస్తుందని అన్నారు. పని దగ్గర మంచినీళ్ళు, నీడకు టెంటు, మెడికల్ కిట్టు వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. కూలీల సంఖ్య పెరుగుతుంటే పనిదినాలు పెంచకుండా తగ్గిస్తుందని దుయ్యబట్టారు. కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 200రోజుల పనిదినాలు కల్పించాలని, రోజుకు ఆరు వందల రూపాయ కూలీ ఇవ్వాలని, ప్రమాద భీమా పది లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. కొలతల ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి ఈనెల 30న తలపెట్టిన ఛలో కలెక్టరేట్ ధర్నాకు కూలీలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కాకి రమేష్, సీపీఎం నాయకులు పల్లపు రవి, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన గొర్రెలతో బాధిత కుటుంబం



- వీదికుక్కల దాడిలో 40 గొర్రెలు మృతి
- బాధిత కుటుంబానికి మూడు లక్షల ఆర్థిక నష్టం
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న బాధిత కుటుంబం



మహేశ్వరం, మే 28,(నగరనిజం) : గొర్రెల మందపై వీధి కుక్కల దాడితో ఓ కుటుంబానికి తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందిరంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని దయ్యాల గుండు తండా (డీజి తండా)లో ఈ సంఘటన చోటుచేసుకుంది. దయ్యాల గుండు తండావాసులైన రామవత్ ధాఖ్యకు చెందిన గొర్రెల మందపై మంగళవారం రాత్రి తీవ్ర స్థాయిలో వీధికుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో నలభైకి పైగా గొర్రెలు మృతి చెందినట్లు బాధిత కుటుంబం తెలిపింది . మంగళవారం రాత్రి దొడ్డిలోకి గొర్రెలను తరలించి ఇంటికి వెళ్లిన గొర్రెల యజమాని రమావత్ డాక్య, ఉదయం తిరిగి దొడ్డి దగ్గరికి వచ్చి చూసేసరికి గొర్రెలు మృతిచెందిన దృశ్యం కనిపించింది దీంతో బాధితుడు బోరుణ విలపించాడు. వీధికుక్కలు 8 నుండి 10 వరకు గుంపుగా వచ్చి, గొర్రెలపై దాడి చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడిలో బాధిత కుటుంబానికి దాదాపు రూ. మూడు లక్షల ఆర్థిక నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపారు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధికుక్కల నియంత్రణ కోసం అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించాలని స్థానికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



- కెఎల్ఆర్ ట్రస్టు ద్వారా బాదిత కుటుంబానికి 50వేల ఆర్థిక సహాయం

వీధి కుక్కలు తీవ్రంగా దాడి చేయడంతో 40 గొర్రెలు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్ ట్రస్టు) ద్వారా బాధిత కుటుంబానికి తక్షణమే 50వేల రూపాయలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా బాధితులైన రామావత్ డాక్య బిచ్చాని దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన యాదయ్య కాకి ఈశ్వర్ వత్తుల రఘుపతి బంగరుగల లాజర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మలబార్ గ్రూప్ 'హంగర్ ఫ్రీ వరల్డ్' కార్యక్రమానికి శ్రీకారం







హైదరాబాద్, దిల్‌సుఖ్‌నగర్,మే 28,(నగంనిజం) : ప్రముఖ ఆభరణాల రిటైలర్ మలబార్ గోల్డ్ , డైమండ్స్ మరియు మలబార్ గ్రూప్ ఆధ్వర్యంలో 'హంగర్ ఫ్రీ వరల్డ్' కార్యక్రమం తెలంగాణలో ప్రారంభమైంది. రోజుకు 2,100 భోజనాలు పంపిణీ చేయాలనే లక్ష్యంతో మలబార్ గ్రూప్ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తోంది. హైదరాబాద్‌లోని దిల్ సుఖ్ నగర్ మలబార్ గోల్డ్ బ్రాంచ్ లో ఈ సేవా కార్యక్రమం ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, తులసి శ్రీనివాస్, స్టోర్ హెడ్ మహమ్మద్ షరీఫ్, మేనేజర్ శైలేష్ కుమార్, మోహన్ కుమార్, సుగంధి పాల్గొన్నారు.ప్రతి రోజు 70,000 భోజనాలు పంపిణీ చేసే లక్ష్యంతో, భారత్ మరియు జాంబియాలో 'హంగర్ ఫ్రీ వరల్డ్' ప్రాజెక్ట్ కొనసాగుతోంది. ఈ పథకానికి ఆధునిక వంటశాలలు, శిక్షణ పొందిన వంట నిపుణులు, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి కలిగిన సిబ్బంది తోడ్పాటు అందిస్తున్నారు. ఈ చర్యలు మలబార్ గ్రూప్ యొక్క సమాజపట్ల ఉన్న కట్టుబాటును ప్రతిబింబిస్తున్నాయి.మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహ్మద్ మాట్లాడుతూ, "మేము చేసే వ్యాపారంలో సంపాదించిన కొంత భాగాన్ని సమాజానికి తిరిగి అందించడం మా ధ్యేయం. మే 28ను మేము వార్షిక సి.ఎస్.ఆర్ దినోత్సవంగా జరుపుకుంటాము. ఆకలి నిర్మూలనకు మద్దతు ఇవ్వడం ద్వారా పేదలకు సుస్థిర భద్రతను కల్పిస్తాం" అని తెలిపారు. ఇక విద్యా రంగంలోనూ మలబార్ గ్రూప్ విశేషంగా పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా 716 మైక్రో లెర్నింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి వీధి బాలలకు విద్య, పోషకాహారం అందిస్తోంది. వీటివలన 32,000 మందికి పైగా పిల్లలు లబ్ధిపొందగా, 9,000 మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించబడ్డారు. అదేవిధంగా, 1,14,000 మంది బాలికలకు విద్యా స్కాలర్‌షిప్‌లు అందించినట్టు మలబార్ వెల్లడించింది.'గ్రాండ్‌మా హోమ్స్' పథకం ద్వారా నిరాశ్రయ మహిళలకు ఉచిత వసతి, సంరక్షణ అందిస్తోందని పేర్కొన్నారు. బెంగళూరు, కేరళ, హైదరాబాద్‌లో ఇప్పటికే ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని చెన్నై, కోల్‌కతా, ఢిల్లీ, ముంబై నగరాలకు విస్తరించనున్నట్టు మలబార్ గ్రూప్ ప్రణాళికలు రూపొందిస్తోంది. మలబార్ గోల్డ్ డైమండ్స్ 1993లో స్థాపించబడింది. ప్రస్తుతం 13 దేశాల్లో 400 కంటే ఎక్కువ షోరూమ్స్ తో, మలబార్ ప్రపంచంలోని 6వ అతిపెద్ద ఆభరణాల రిటైలర్‌గా స్థానం సంపాదించింది. 6.2 బిలియన్ డాలర్ల వార్షిక టర్నోవర్‌తో, డెలాయిట్ లగ్జరీ గూడ్స్ వరల్డ్ ర్యాంకింగ్‌లో 19వ స్థానంలో నిలిచింది.సామాజిక బాధ్యతలతో కూడిన వ్యాపారం మలబార్ గ్రూప్ లక్ష్యం. ఆహారం, ఆరోగ్యం, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ, విద్యా రంగాలపై దృష్టి పెట్టినట్లు మలబార్ గ్రూప్ చైర్మన్ పేర్కొన్నారు.'హంగర్ ఫ్రీ వరల్డ్' మలబార్ గ్రూప్ యొక్క ప్రాధాన్యత గల సామాజిక సేవా కార్యక్రమం. దీని ద్వారా పేదలకు ఉచితంగా ఆహారం అందించడం, పేదరిక నిర్మూలన కోసం కృషి చేయడం ప్రధాన లక్ష్యం.











# మే 31 తారీకు చలో వరంగల్



ములుగు మండలం, మే ,28,(నగర నిజం): మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల సమావేశం సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు బుడిగె మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూమంద కృష్ణ మాదిగ ఈ నెల 27వ తేదీన ఢిల్లీ లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకొని రైలు మార్గం ద్వారా 31 న ఉదయం 10 గంటలకు వరంగల్ కు చేరుకుంటున్న సందర్భంగా పెద్ద ఎత్తున స్వాగతం పలకడానికి ప్రతి గ్రామం,మండలం, నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలి రావాలని కోరారు. ఈ సమావేశానికి ములుగు మండల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఆదాసు మహేష్, ములుగు మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము వినోద్ కుమార్, అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఎన్.రమేష్ బాబుకు మాదాల వీరభద్రరావు పురస్కార ప్రదానం



హైదరాబాద్ మే28 (నగరనిజం న్యూస్ ): నిస్వార్థ తత్వానికి, నిజాయితీకి దర్పణమైన మాదాల వీరభద్రరావు 2025 పురస్కారాన్ని సీని యర్ జర్నలిస్ట్ ఎన్.రమేష్ బాబుకు అందజేశారు. చిక్కడపల్లిలోని శ్రీకృష్ణమందిరంలో ఈ కార్యక్రమం జరిగింది. మాదాల వీరభద్రరావు స్మారక సమితి, సాధన సాహితీ స్రవంతి సంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంత రిజిస్ట్రార్ డాక్టర్ టి.గౌరీశంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ఎన్.రమేష్బా బుకు పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శంకరనారా యణ, సాధన నర్సింహాచార్య, మాదాల రాజేంద్రప్రసాద్, రఘుశ్రీ, రాయపోలు రమణ, కడియం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకి ఇచ్చిన హామీల అమలును జూన్ 2వ తేదీలోపు ప్రారంభించాలి

- **తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుల్లు డాక్టర్ చిమ శ్రీనివాస్**




హైదరాబాద్ మే 28 (నగరనిజం న్యూస్ )గత 2023 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకి 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని, 6 గ్యారెంటీ హామీలలో హామీ ఇవ్వడం జరిగింది. ఆ ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం, ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ విజయంలో ముఖ్య భూమికను పోషించడం జరిగింది. మీరు ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వంగా పనిచేస్తున్నందులకు ధన్యవాదములు. అదే విధంగా తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుల్లు డాక్టర్ చిమ శ్రీనివాస్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాస్దినట్లు డాక్టర్ చిమ శ్రీనివాస్ తిలిపారు. సందర్బంగా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేర్పిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, గుర్తింపు కార్డులు జారీ చేయాలి. సంక్షేమ పథకాలలో, ఇందిరమ్మ ఇండ్లలో రాజీవ్ యువ వికాసంలలో 20% కోటా ఉద్యమకారులకు కేటాయించాలి. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి 10 వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలి తెలంగాణ సాంస్కృతిక విభాగంలో వెయ్యి ఉద్యోగాలు కల్పించి తెలంగాణ ఉద్యమ కళాకారులకి కేటాయించాలి.తెలంగాణ ఉద్యమ నమస్కారాలతో... ఇటి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు దయానంద్, కొండ స్వామి, గగన్ కుమార్, వీరాస్వామి, కొంతం యాది రెడ్డి, జగన్ యాదవ్, సుదర్శన్ రావు, ఆర్కే భూపాల్, సుదర్శన్, శివ కుమార్ నేత, విష్ణువర్ధన్, శ్యామల, ప్రభు గుప్తా, రామ్ బాబు, నరేందర్ గౌడ్, చంద్ర శేఖర్, లక్ష్మణ్, గౌస్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు

# శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమంలో ఘనంగా అధ్యాత్మిక ధార్మిక, కార్యక్రమాలు

- **నృత్యాభినయంతో కళా ప్రియులను కట్టి పాడేసిన సి హెచ్ శివాని శిష్య బృందం**



బాసర మే 28 (నగరనిజం న్యూస్ ) వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపములో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము( కోటి పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము ) మాసో త్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమములు, అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవం గా జరిగినవి. ముందుగా దీపారాధన,కలశస్థాపన, పుణ్యాహవచనము ,లక్ష్మీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య, కోటి పార్థివ లింగ సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకము , కుంకుమార్చన ,గణపతి, నవగ్రహ ,రుద్ర ,సరస్వతి హోమములు, భూదాన సంకల్ప పూజ, మరియు అన్నదానము ఘనంగా జరిగింది..సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు గడించిన మెదక్ వాస్తవ్యులు నటరాజ కళా తోరణం వ్యవస్థాపక అధ్యక్షులు నాట్యాచార్యులు సి హెచ్ శివాని కి ఉత్తమ సాంస్కృ తిక నాట్య సేవా పురస్కారము శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీనిర్మల సంధ్య అంబికానాథ శర్మ దంపతులు అందజేసినారు. నాట్య గురువుల యొక్క శిష్యులు చక్కని నృత్యాభినయంతో కళా ప్రియులను కట్టి పాడేశారు.పదాలకు అనుగుణంగా అడుగులు వేస్తూ భావాలకు అద్దం పట్టేలా అభినయిస్తూ ప్రదర్శించిన నృత్యాంశములు అందరిని ఆకట్టుకున్నాయి.ఉత్తమ సాంస్కృతిక నాట్య సేవ పురస్కార గ్రహీత సి హెచ్ శివాని సభలో మాట్లాడుతూ బాసర సరస్వతి క్షేత్రము లో ఈ పురస్కారం అందుకోవడము ఆనందము గా మరియు గర్వము గా ఉన్నదని మరియు బాసర సరస్వతి దేవాలయం సన్నిధి లో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రతి నెల మాసోత్సవము సందర్భముగా ప్రత్యేక పూజ కార్యక్రమములు, సంగీత, సాహిత్య,నృత్య, ధార్మిక , ఆధ్యా త్మిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు.ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ సభలో మాట్లాడుతూ బాసర సరస్వతి క్షేత్రము లో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్ర మ మాసోత్సవం ప్రతి నెలలో మూడవ ఆదివారము అనగా జూన్ 15 న భరత నాట్య, కూచిపుడి నాట్య ప్రదర్శనలు నిర్వహించనున్నామని ఆసక్తి గల నాట్య గురువులు 9948332032 ఈ నెల 29 లోపు సంప్రదించి మీ సంస్థ పేర్లు నమోదు చేసుకోవాలని మరియు భీంగల్ వాస్తవ్యులు జవ్వాజి రాజేశ్వర్, భూమయ్య, సత్యనారాయణ, పల్లికొండ వెంకటేశ్వర్లు, రాజేశ్వర్ ,నీల రాజేశ్వర్, ఉమాకాంత్ , మనీష్ తదితరులు అన్నదాన కార్యక్రమానికి సహకరించారాని అంబికానాథ శర్మ తెలిపారు

# వీధి కుక్కల సమస్య లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలి

- **బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన అందెల శ్రీరాములు యాదవ్**





మహేశ్వరం మే 28 (నగరనిజం) :వీదికుక్కల దాడిలో 40 పైగ గొర్రెలు మృత్యువాత పడడం అత్యంత బాధాకరమైన విషయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని దయ్యాల గుండు తండా కి చెందిన రామవత్ డాక్య వృత్తిరీత్యా గొర్లను మేపుకుంటూ జీవనోపాధి కొనసాగించేవారు. మంగళవారం రాత్రి గొర్రెలను వీధి కుక్కలు కొరికి చంపడంతో 40 కి పైగా గొర్రెలు చనిపోయిన విషయాన్ని అందెల శ్రీరాములు యాదవ్ పార్టీ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్నారు. బుధవారం ఉదయం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి బాసటగా ఆర్థిక సాయం అందించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి నుండి వీధికుక్కలను తీసుకువచ్చి గ్రామాల పరిసర ప్రాంతాల్లో వదిలిపెడుతుంటే గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతోనే దారుణాలు జరుగుతున్నాయని ఆయన మండిపడ్డారు. నేడు వీధి కుక్కలు గొర్రెల పై దాడి చేశాయి అదే పిల్లలపై దాడి చేస్తే పరిస్థితి ఏంటి అని ఆయన అధికారులను నిలదీశారు. గ్రామాలలో వీధి కుక్కల సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డాక్యనాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు యాదీష్, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు వణంపల్లి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ఎల్ఓసిలు అందజేసిన

- **ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





మహబూబ్ నగర్ జిల్లా: నగర నిజం మే 29 మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన మహ్మద్ ఖలీఫా, ఓమర్ ఫరూఖ్, ఖుదిసియా బేగం అనారోగ్య కారణాలతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి మెరుగైన చికిత్స నిమిత్తం ఒక్కొక్కరికి 2 లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి లను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో బుధవారం నాడు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బాధితులు రేవంత్ రెడ్డి సీఎం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ల కి ప్రత్యేక కృతజ్ఞలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# మే 29న తాండూర్ యువత మెగా జాబ్‌మేళాని సద్వినియోగం చేసుకోవాలి

- **ముఖ్యమంత్రి ఆశయానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆచరణ**
- **తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటి రామలింగం, శ్రీ పోట్లీ మహారాజ్ దేవాలయం డైరెక్టర్ నీరటి సైదమ్మ**





నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 28::::యువత ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే మనో హర్ రెడ్డి ఆధ్వర్యంలో.. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటి రామలింగం, శ్రీ పోట్లీ మహారాజ్ దేవాలయం డైరెక్టర్ నీరటి సైదమ్మ యువతకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్రనైపుణ్యాభివద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈజీఎంఎం) ఆధ్వర్యంలో ఈ నెల 29న తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మెగా ఉద్యోగ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉద్యోగ మేళాలో మార్కెటింగ్, సేల్స్,ఫార్మసీ, నర్సింగ్ ,రియల్ ఎస్టేట్ , ఐటీ, బ్యాంకింగ్, సెక్యూరిటీతో పాటు తదితర రంగాలలో 50 ప్రైవేట్ కంపెనీలలో దాదాపు 10,000 ఖాళీలకు ఎంపిక ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. 18 నుంచి 55 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు విద్యార్హత సర్టిఫికెట్స్తో మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని విన్నవించారు. మరోవైపు.. జాబ్ మేళాలో ఉద్యోగం పొందని వారికి కూడా ఉచితంగా మూడు నెలల పాటు వసతి , భోజన సౌకర్యంతో శిక్షణ ఇచ్చి, ఉద్యోగం కూడా ఇప్పించడం జరుగుతుందని , తాండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు .

# రేపే మరికుంటలో ఘనంగా భగీరథ విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయాలని

- **సాగర జిల్లా అధ్యక్షులు మోడల తిరుపతయ్య సాగర్**



వనపర్తి జిల్లా: నగర నిజం మే 29 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) : వనపర్తి జిల్లా కేంద్రంలోని తొమ్మిదో వార్డ్ మరి కుంట లో రేపు 30.05.2025 శుక్రవారం రోజున భగీరథుని విగ్రహావిష్కరణ లో ప్రతి ఒక్క సాగర బంధువులు పాల్గొనాలని జిల్లా అధ్యక్షులు మోడల తిరుపతయ్య సాగర్ తెలిపారు. జిల్లా నుంచి కాకుండా రాష్ట్రంలో సగర రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ప్రధాన కార్యదర్శి గౌరిక సత్యం సాగర్, వనపర్తి స్థానిక ఎమ్మెల్యే మేగా రెడ్డి , రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లాల చిన్నారెడ్డి , మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, తదితల ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్క సాగర బంధువులు మహిళా నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, యూత్ నాయకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ భగీరథ మహర్షి కఠోరమైనటువంటి తపస్సు చేసి దివి నుంచి భూమికి గంగను తీసుకొచ్చే ప్రయత్నం చేయడం జరిగింది. ఆ సందర్భంగా గంగామాత ప్రత్యక్షమై దివి నుంచి భువికి నేను నేరుగా వస్తే భూమండలం అల్లకల్లోలం అయితదని గంగా మాత భగీరథ మహర్షికి తెలపడం జరిగింది శివుడికి తపస్సు చేస్తే శివుని తలపై నేను గంగగా వాలి భూమి పైకి వస్తానని గంగామాత తెలపడం జరిగినది శ్రీ భగీరథుడు మళ్లీ శివుడికి ప్రత్యక్షం కావడం కోసం ఒంటి కాలుపై తపస్సు చేసి కఠోరమైనటువంటి దీక్ష చేపడతాడు అప్పుడు శివుడు ప్రత్యక్షమై ఆ గంగను తన జటాజూటం పైకి తీసుకుని ఆ యొక్క నీరును సగరుల పైన పారిస్తానని భగీరథుని తపస్సుమిచ్చి చెప్పడం జరిగింది అప్పుడు గంగా మాత దివి నుంచి భువికి నీరుగా మారి రావడం జరుగుతుంది శివుడు ఆ గంగను తన శిరస్సుపై తీసుకొని అక్కడి నుంచి సగర వంశస్తులపై పారించడం జరుగుతది తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్ వనపర్తి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ సాగర రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణు సగర వనపర్తి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చీర్ల జనార్ధన్ సగర, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజు సాగర్, గొబ్బూరి చంద్రాయుడు సగర ఛీర్ల నాగేంద్రం సగర, టౌన్ యూత్ అధ్యక్షులు చీర్ల మహేష్ సాగర్, మర్రికుంట ప్రధాన కార్యదర్శి చీర్ల రాజు సగర కోశాధికారి మో డల శివసాగర్ ఉపాధ్యక్షులు యాదగిరి సాగర్ పట్టణ మాజీ అధ్యక్షులు చీర్ల పెదనాగులు సగర,అధ్యక్షులు చీర్ల ఆంజనేయులు. ప్రధాన కార్యదర్శి చీర్ల రాజు. అధ్యక్షులు చీర్ల నాగేంద్రం. కోశాధికారి మోడల్ శివ. ఉపాధ్యక్షులు మోడల్ యాదగిరి. చీర్లనాగ స్వామి. చీర్ల శ్రీనివాసులు. చీర్ల అయ్యన్న చీర్ల సత్యం చీర్ల నాగరాజు. మహేష్. గుంటి సుధాకర్. గుంటి మహేష్. రాజు.ఛీర్ల శాంతన్న సగర, తదితరులు పాల్గొన్నారు...

# వివిధ మండలాల్లో వరి ధాన్యం కేంద్రాల వద్ద అకస్మాత్తుగా తనిఖీ చేసి కొనుగోలు వేగవంతం చేయాలని

- **అధికారులకు సూచించారు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు**



వనపర్తి జిల్లా: నగర నిజం మే 29 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)వనపర్తి జిల్లాధాన్యం కొనుగోళ్లపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. వెంకటేశ్వర్లు బుధవారం నాడు ఆకస్మిక తనిఖీ – కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశం.జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ)జి. వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం ఆయన పెబ్బేరు మార్కెట్ యార్డు, షేర్ పల్లి, పెద్ద దగడ బెక్కం, వెలుగొండ, వీపనగండ్ల, కల్వరాల, బుసిరెడ్డిపల్లి గోడౌన్, కేతపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని కేంద్రాల ఇన్‌చార్జులను ఆదేశించారు. ధాన్యాన్ని వెంటనే తరలించడానికి అవసరమైన లారీలను మరిన్నింటిని అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. హమాలీలను పెంచాలని, అలాగే ఎక్కువ ట్రాక్టర్లను ఉపయోగించి ధాన్యాన్ని దగ్గరలోని గోడౌన్లు, రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు.అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యాన్ని తడవకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు శుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. తద్వారా కొనుగోలు ప్రక్రియ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

# సీఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ -

- సీనియర్ నేత కోడిగంటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు కలిసిన లబ్ధిదారులు
- శంషాబాద్ (మం) లోని పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




రాజేంద్రనగర్, మే 28(నగరనిజం ప్రతినిధి): ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యుడు టీ ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. సీఎం సహాయ నిధి పథకం పేద ప్రజలకు ఒక గొప్ప వరం లాంటిదన్నారు. బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మండలానికి చెందిన పలువురు బాధిత లబ్ధిదారులు పార్టీ సీనియర్ నేత కోడిగంటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ మండలంలోని పాలమాకుల్ గ్రామానికి చెందిన పాలొల్ల బాలరాజ్ కు 32 వేలు, కవ్వగూడ గ్రామానికి చెందిన రోడ్ల సాయికి 38 వేలు, సాయి కి 60 వేలు, మెరుగు లావణ్య కు 38 వేల చొప్పున ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేశారు. అదేవిధంగా శంషాబాద్ మండలం లోని జూకల్ గ్రామానికి చెందిన రాళ్ల బండి కుమార్ కు 31 వేలు, మల్కారం గ్రామానికి చెందిన పిండి ప్రేమలత కు 50 వేల చొప్పున ముఖ్యమంత్రి సహాయని చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆర్థిక స్థోమత లేక కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోలేని ఎందరో నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఒక గొప్ప వరం లాంటిదన్నారు. ఆర్థిక స్తోమత లేని ప్రతి ఒక్క నిరుపేద సీఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మరోవైపు సీఎం సహాయనిధి చెక్కుల మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత కొడిగంటి చంద్రారెడ్డి, మాజీ సర్పంచులు రమేష్ యాదవ్, కోడూరు నరసమ్మ, సత్యానంద్, మహేందర్ రెడ్డి, పార్టీ నేతలు గండిగూడ మహేందర్ ముదిరాజ్, నరేష్ గౌడ్, శ్రీకాంత్, రమేష్ గౌడ్, ఆదర్శ్, చందు తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్ణాటక, తమిళనాడు, ఏపీలో ఐటీసీ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా కార్యక్రమం




ఆదిలాబాద్ / నగరనిజం: ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డవలప్మెంట్ సహకారంతో ఐటిసి లిమిటెడ్ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాంను విజయవంతంగా ముగించింది.ఈ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్ న్యూట్రిషన్ సైన్సెస్ లీడ్ డాక్టర్. అగాథ బెట్సీ,ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డవలప్ మెంట్ డైరెక్టర్ డాక్టర్. శంతను శర్మమాట్లాడుతూ అక్టోబర్ 2024లో ప్రారంభించబడిన ఈ కార్యక్రమం అయోడిన్ లోపం వలన కలిగే వ్యాధుల (ఐడీడీ)పై చైతన్యం కలిగించే లక్ష్యాన్ని కలిగి ఉందన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణాల్లోని 30 జిల్లాల్లో ఆరోగ్యకరమైన ఆహారపు పద్ధతులను గురించి ప్రచారం చేస్తోందన్నారు.కేవలం ఏడు నెలల స్వల్ప కాలంలో, కార్యక్రమం తన ప్రారంభపు లక్ష్యాన్ని అధిగమించిందని, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, యుక్త వయస్సు బాలికలు మరియు బాలురు సహా 7.5 లక్షల ప్రజల పై వినూత్నమైన మరియు పెద్ద ఎత్తున ప్రభావవంతమైన పద్ధతుల ద్వారా సానుకూలంగా ప్రభావం చూపించిందన్నారు. అయోడిన్ లోపం వలన కలిగే వ్యాధులు, అయోడిన్ ప్రయోజనాలు, ఇతర కీలకమైన సూక్ష్మ పోషకాలు, సమగ్రమైన పౌష్టికాహారం మరియు ఆరోగ్యకరమైన ఆహారపు పద్ధతుల గురించి విస్తృతంగా చైతన్యం కలిగించడానికి ఐటీసీ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం రూపొందించబడిందన్నారు. దీనిని అమలు చేయడంలో భాగంగా శాశ్వతంగా ప్రవర్తనలో మార్పు కలగడం మరియు ఆరోగ్య ఫలితాల గురించి సమాజాలు బాధ్యతవహించడం నిర్ధారించడానికి ఈ కార్యక్రమం సమాజంలో అవగాహన కలిగించడం, సాంస్కృతికపరమైన జోక్యాలు, సాంకేతిక ఆవిష్కరణ మరియు సామర్థ్య రూపకల్పనల మిశ్రమంతో దృఢంగా, పలు రకాల విధానాలతో రూపొందించబడిందన్నారు.పాఠశాలల్లో 48 స్మార్ట్ బోర్డ్స్ ఏర్పాటు చేయడంతో పాటు 42 వాల్ పెయింటింగ్స్, విద్యార్థులతో కూడిన 67 పాఠశాల అవగాహన సమావేశాలు నిర్వహించబడ్డాయని, పోషకాహారం పై డిజిటల్ అభ్యాసనలు ప్రారంభించబడ్డాయన్నారు. 33 సమావేశాల్లో 5,462 మంది ఫ్రంట్ లైన్ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వబడింది అన్నారు. అయోడిన్ మరియు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం గురించి ముందస్తుగా రికార్డ్ చేసిన ఆడియో సందేశాలు 48,000 మందిలో వ్యాప్తి చేయబడగా, షార్ట్ టెక్స్ట్ మెసేజ్లు 39,000 మందికి పైగా ప్రజలకు పంపించబడ్డాయని చెప్పారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



నగర నిజం న్యూస్ మే 28 జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమీటి ఎన్నిక అధ్యక్షులు గా చెన్నాపురం యాదయ్య.అధ్యక్షులు కొయ్యాడ వెంకటేష్ ఉపాధ్యక్షులు రమణా రెడ్డి మరాఠి బాబు ప్రధాన కార్యదర్శి. బూడిద వెంకటేష్ కోశాధికారి కోట్ల చెన్నా రెడ్డి జాయింట్ సెక్రటరీ . శ్రీను వ. మురళి ప్రచార కార్యదర్శి . రాములు మధు సుధన్ రావ్ శ్రీనివాస్ . పోచయ్య సలహాధారులు . ఐలయ్య . మల్లేష్ మాధవ్ . కుమార్ కార్యవర్గ సభ్యులు యాదగిరి బాబు వీరాస్వామి యాదయ్య రమేష్. ప్రసాద్ మహేష్ మోజెష్ తో కమీటి ఎన్నుకోవడం జరిగిందిలి ఈ కార్యక్రమంలో కుల సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ఇవ్వడం మాదిగలకు దక్కిన గౌరవం -మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్

- పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణకు అభినందనలు తెలిపిన చెన్నం అశోక్




రాజేంద్రనగర్, మే 28(నగరనిజం ప్రతినిధి): దళితుల అభ్యున్నతి, ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా దశాబ్దాల పోరాటం సాగించిన మందకృష్ణ మాదిగకు కేంద్రం పద్మశ్రీ అవార్డును ప్రకటించడం మాదిగ జాతికి లభించిన గౌరవంగా భావిస్తున్నట్లు గొల్లపల్లి మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్ పేర్కొన్నారు. వర్గీకరణ సాధన కోసం అలుపెరుగని పోరాటం సాగించిన యోధుడు మందకృష్ణ మాదిగ అని అశోక్ కొనియాడారు. మరోవైపు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్న మందకృష్ణ మాదిగ కు చెన్నం అశోక్ అభినందనలు తెలిపారు. సామాజిక లక్ష్యంతో ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్ల పాటుగా మందకృష్ణ మాదిగ చేసిన ఉద్యమం చరిత్ర పుటల్లో పోతుందని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్ వ్యాఖ్యానించారు.30 ఏళ్ల క్రితం వర్గీకరణ కోసం చిత్తూరు నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వరకు మండుటెండలో పాదయాత్ర చేసిన మహా నేత మందకృష్ణ మాదిగ అని ఆయన చెప్పారు. మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పాటు సాగించిన రాజీలేని పోరాటం ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం జరిగిందని అశోక్ అభిప్రాయపడ్డారు. దేశంలోనే తొలి రాష్ట్రంగా వర్గీకరణ కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి దామోదర రాజనర్సింహ కు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగ సామాజిక సేవను గుర్తించి పద్మశ్రీ అవార్డును ప్రకటించడం యావత్ మాదిగ జాతికి లభించిన గౌరవంగా భావిస్తున్నట్లు చెన్నం అశోక్ పేర్కొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఈ కోర్స్‌లు




దిల్సుక్నగర్ మే 28 (నగర నిజం).. ఇమేజ్ క్రియేటివిటీ ఎడ్యుకేషన్ మల్టీ మీడియా ఆఫీసును దిల్షుక్ నగర్,మూసారంబాగ్ నూతన ఆఫీసును ప్రారంభించిన తెలంగాణ కౌన్సిలర్ హయర్ ఎడ్యుకేషనల్ సెక్రెటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, ఇమేజ్ గ్రూప్ ఆఫ్ క్రియేటివిటీ ఎడ్యుకేషన్ ఫౌండర్,సీఈవో కుమార్. భారతదేశం లో గత 29 సంవత్సరాలుగా అత్యంత అనుభవజ్ఞులైన,సృజనాత్మకత డిజిటల్ మీడియా సంస్థ ను ప్రారంభించడం ఆనందంగా ఉందని శ్రీరామ్ వెంకటేష్ తెలిపారు. నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ల,మల్టీమీడియా ఎంటర్టైన్మెంట్ సెక్టార్ కౌన్సిల్ యొక్క గుర్తింపు ఇమేజ్ క్రియేటివిటీ ఎడ్యుకేషనల్ సంస్థ పొందని ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ తెలిపారు.సీ- టెక్,జనరేషన్ ఏఐ లో ప్రవేశాలు ప్రారంభించామని దిల్షుక్ నగర్ ఇమేజ్ క్రియేటివిటీ ఎడ్యుకేషనల్ ఇంచార్జ్ వెంకటేశ్వర రాజేంద్రన్ తెలిపారు. యానిమేషన్,, గేమింగ్, డిజైన్, మేషన్ గ్రాఫిక్స్ మొదలైన వివిధ రంగాలలో విద్యార్థులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ యుగం లో కృత్రిమ మేధస్సు ఉపయోగించుకునే అవకాశాలు కల్పించుకోవాలని అన్నారు. నిరుద్యోగ యువతకు ఈ కోర్స్ లు నేర్చుకోవడం ద్వారా అధిక డిమాండ్ ఉన్న ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని వెంకటేశ్వర రాజేంద్రన్ తెలిపారు.మా సంస్థలో శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులకు వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని వెంకటేశ్వర రాజేంద్రన్ అన్నారు.


# ఘనంగా స్వతంత్ర సమరయోధుడు వీర సావర్కర్ జయంతి వేడుకలు



చౌటుప్పల్ మే 28 (నగరనిజం) : భారత్ వికాస్ పరిషత్ కొమరం భీమ్ శాఖ చౌటుప్పల్ ఆధ్వర్యంలో వినాయక దామోదర్ వీర సావర్కర్ 142 వ జయంతిని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ బ్రాంచ్ సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామ యోధుడు హిందూ మహాసభ అధ్యక్షుడు , అనైక్యత, అంటరానితనం, సాంఘిక దురాచారాలతో కష్టాలు పడుతున్న హిందూ సమాజంలోని అసమానతలు రూపుమాపి జాతిని సమైక్యం చేసేందుకు నడుం బిగించిన హిందూ సమాజ సంఘ సంస్కర్త , సమాజంలోని వివిధ వర్గాల మధ్య ఐక్యత తీసుకురావడానికి సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేసి సామాజిక సమరసతకు బాటలు వేసిన ఆద్యుడు,మతం మారడం జాతీయత మారడంతో సమానం అని ప్రకటించిన జాతీయవాది రెండు యావజ్జీవ కారాగార శిక్షలు అనుభవించిన స్వాతంత్ర్య సంగ్రామ యోధుడు దేశం కోసం కుటుంబాన్ని ఆస్తిని అన్నింటినీ తృణపాయంగా అర్పించిన త్యాగశీలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు చికూరి వెంకటేష్,ప్రధానోపాధ్యాయులు శివకుమార్, పీడీలు లింగయ్య, శోభ,అనిల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

- నందమూరి యువసేన నాయకులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్



చౌటుప్పల్ మే 28 (నగర నిజం) : చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ తెలుగు రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించిన మహోన్నత వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని అన్నారు.తెలుగు ప్రజల గుర్తింపు విశ్వవ్యాప్తం చేసిన ఎన్టీఆర్ కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ ప్రజా సంక్షేమం,రాజకీయ,సినిమా సాంస్కృతిక రంగాల్లో చేసిన కృషి,కోట్లాది హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో పబ్బు శ్రీనివాస్ గౌడ్,సిలువేరు భిక్షపతి,రాచర్ల భద్రయ్య,అప్పిసు లింగస్వామి,చందుపట్ల సాయి నేత తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో బిఆర్‌కె న్యూస్ రిపోర్టర్ ఎల్లిమల్ల శ్రీనివాస్

- గత నెల రోజుల నుండి గాయంతో బాధపడుతూ మంచనాబడ్డ పేద రిపోర్టర్
- ఆదుకునే వారు లేరా అని ఆందోళన చెందుతున్న కుటుంబం




ఖమ్మం: మే 28, ( నగరం నిజం ప్రతినిధి ):ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గానికి చెందిన బి.ఆర్.కె న్యూస్ రిపోర్టర్ ఎల్లి మల్ల శ్రీనివాస్ గత నెల రోజుల క్రితం గాయాల పాలైనారు. అనుకోకుండా జరిగిన గాయం ఇన్ఫెక్షన్ అయ్యి కాలు వాసిపోయి, అనారోగ్యం పాలైన శ్రీనివాస్ మంచాన పడినాడు, నిరుపేద కుటుంబం కావడంతో ఆదుకునే వారు లేక, హాస్పటల్ కి పోయి చూపించుకునే స్థోమత లేక, దినదిన గండం గా తన యొక్క బతుకును వెల్లదీస్తున్నారు, ఇంకా నెల రోజులు పూర్తిగా వైద్యం చేయించుకుంటే కాలు నయం అవుతుందని డాక్టర్లు చెప్పినట్లు శ్రీనివాస్ తోటి విలేకరుల మిత్రులతో చెబుతూ వాపోయారు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న తనను ఇంతవరకు తోటి విలేకరులు గాని, రాజకీయ నాయకులు గాని, ప్రజా ప్రతినిధులు గాని, ఎవరు పరామర్శించిన పాపాన పోలేదు అని, ఆదుకున్న వారు ఒక్కరు లేరని తమ ఆవేదన వ్యక్తం చేశారు.

# మజ్జిగ పంపిణీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.




ఖమ్మం: మే 28, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో యోగానంద లక్ష్మి నరసింహా స్వామీ దేవాలయం పునః ప్రతిష్ట మహొత్సవానికి విచ్చేయుచున్న భక్తులకు జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు మోహమ్మద్ అజ్గర్ అధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బుల్లేట్ బాబు, సామినేని వెంకటయ్య,పసుపులేటి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ టౌన్ ప్రాంతంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు




ఖమ్మం: మే 28, ( నగర నిజం ప్రతినిధి ): ఖమ్మం : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు , విశ్వవిఖ్యాత , నటసార్వభౌమ , నటరత్న , పద్మశ్రీ , డాక్టర్ నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా శ్రీ టౌన్ ఏరియా కాల్వఒడ్డ లో ఉన్న ఎన్ టి రామారావు విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు . తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయుడు , సమాజమే దేవాలయం , ప్రజలే దేవుళ్లు అనే నినాదాన్ని శ్వాసగా చేసుకొని తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో బాతరాజు కనకయ్య కందిబండ నరసరావు కొడగంటి ఆంజనేయులు ఓర్స్ కృష్ణ జయరాం కుసుమ రాము మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

- కూలీలకు క్రమం తప్పకుండా వేతనాలు ఇవ్వాలి
- 30న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలి
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు



ఇబ్రహీంపట్నం, మే 28 ( నగరనిజం ) : ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 30న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు తెలిపారు. సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కప్పపహాడ్, ఎలిమినేడు గ్రామాల్లో ఉపాధి పని చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుగ్గరాములు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతంలో పేదలకు వేసవికాలంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు 4 నుంచి 6 వారాలు పెండింగ్ వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పనిచేసిన వారం పూర్తి కాగానే వెంటనే బిల్లులు ఇవ్వాలన్నారు. కొలతల ప్రకారం బిల్లులు రాకపోవడంతో కూలీలు నష్టపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గడం వల్ల కూలీల జాబ్ కార్డులు, పని దినాలు పెద్ద ఎత్తున తగ్గాయన్నారు. రోజువారీ కూలి 307 నిర్ణయించిన కూలీలకు మాత్రం 100 నుంచి 150 కు మించి పడటం లేదన్నారు. పనిచేసిన కూలీ డబ్బులు కూడా ఎప్పుడు వస్తాయో తెలియదన్నారు. వారం వారం వేతనాలు చెల్లింపులు లేవన్నారు. కొత్త జాబు కార్డులు ఇవ్వడం లేదన్నారు. పే స్లిప్పులు ఇవ్వడం లేదన్నారు. పని ప్రదేశంలో త్రాగునీరు నీడ కోసం టెంట్, మెడికల్ కిట్టు వంటి కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పనిముట్లు ఇవ్వడం లేదన్నారు. ప్రమాదం జరిగితే ఆదుకునే నాధుడే లేడని ఆందోళన వ్యక్తం చేశారు. రోజు కూలి 600 ఇచ్చి 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలన్నారు. పట్టణ పేదలకు ఉపాధి పనిని కల్పించాలని ఈ నెల 30న జరిగే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు గణేష్, మండల నాయకులు ప్రభుదాస్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రంగాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవపేట్ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో

- రంగాపూర్ గ్రామంలో ఇంద్రమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,





షాద్నగర్ ప్రతినిధి మే 28 నగర నిజం : నాడైనా,నేడైనా,ఏనాడైనా పేదోడి సొంతింటి కల నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవపేట్ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీఎం శివ శంకర్ గౌడ్, హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదవాడి సొంతింటి కల ఊహ గానే మిగల కుండా అర్హులైన ప్రతీ కుటుంబానికి పక్కా ఇంటి నిర్మాణం చేపట్టాలని బాధ్యతగా భావించిన సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రతీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించామని అన్నారు.త్వరలోనే మరి కొన్ని ఇండ్లు అదనంగా తీసుకొచ్చి అర్హులైన పేదలకు కానుకగా అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో నందిగామ ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, నందిగామ సింగిల్ విండో చైర్మన్ తోట రాజగోపాల్, నందిగామ మండల మాజీ వైస్ ఎంపీపీ మంజుల తులసిరామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జింకల జంగయ్య యాదవ్, మాజీ సర్పంచులు ఏనుగొండ రమేష్ గౌడ్, జటావత్ రాజు నాయక్, మాజీ ఎంపీటీసీలు నవపేట్ ఇంద్ర శ్రీనివాస్ గౌడ్, కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రూప్ సింగ్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ జింకల నాగేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జింకల జంగయ్య, మాజీ ఉపసర్పంచ్ జింకల సుజాత చంద్రశేఖర్, తోట మహేందర్, రాణి గోపాల్ నాయక్, మాజీ వార్డ్ సభ్యులు కల్వకోల్ శేఖర్ గౌడ్, ఎన్ మల్లేష్, రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైపాల్, గబ్రు నాయక్, కల్వకోల్ సుదర్శన్ గౌడ్, నవపేట్ మల్లేష్, బసవేశ్వర్, రాధ కృష్ణ, శ్రీను నాయక్, అజయ్ గౌడ్, గుండాల వేణు, నీరటి రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రముఖ యోగా శిక్షకురాలు యెల్గాని మహేశ్వరి గౌడ్ ఆధ్వర్యంలో హరిత యోగా



మొయినాబాద్, మే 28 (నగర నిజం):అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రముఖ యోగా శిక్షకురాలు యెల్గాని మహేశ్వరి గౌడ్ ఆధ్వర్యంలో "హరిత యోగా" అనే విశిష్ట కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం యోగా, వృక్షార్పణం మరియు శుభ్రత చర్యలను సమన్వయపరిచేలా ఆవిష్కరించబడింది. ఈ కార్యక్రమంలో జీహెచ్‌డీ చిల్కూరు వైద్యాధికారి డా. సమ్యుక్త రాణి, సముద్ర చాకలి ప్రతినిధులు మరియు డ్వాక్రా సంఘాల నాయకులు పద్మ, అనిత, జయ పాల్గొన్నారు. వారు గ్రామస్థుల సహకారంతో వృక్షార్పణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమం యోగా శిబిరంతో ప్రారంభమైంది. యోగా శిక్షణను మహేశ్వరి గౌడ్ అందించగా, అనంతరం చెట్ల నాటడం, శుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డా. సమ్యుక్త రాణి మాట్లాడుతూ, "ఆరోగ్యం కేవలం శరీరానికి మాత్రమే కాదు, పరిసరాల పరిశుభ్రతకూ ముడిపడినదే. ఇటువంటి కార్యక్రమాల ద్వారా సమగ్ర అభివృద్ధికి దారితీస్తుంది" అని తెలిపారు. యోగా శిక్షకురాలు మహేశ్వరి గౌడ్ మాట్లాడుతూ, "యోగా అనేది జీవన విధానం. ప్రకృతితో సజీవంగా జీవించాలనే సందేశాన్ని హరిత యోగా ద్వారా చైతన్యం చేస్తున్నాం" అని అన్నారు. హరిత యోగా కార్యక్రమం, ఆరోగ్య పరిరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణకు చైతన్యం కల్పించే లక్ష్యంతో రూపొందించబడినదిగా నిర్వాహకులు తెలిపారు.

## ఇన్ముల్ నర్వ గ్రామంలో ముదిరాజ్ సంఘం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,






సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం కొత్తూరు మండలంలోని ఇన్ముల్ నర్వ గ్రామంలో ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షుడు బాబు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజులకు అండగా నిలుస్తున్నారని,బీసీ గణనతో ముదిరాజులకు రాజకీయ అవకాశాలు పెరగనున్నాయని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు పెద్దపీట వేసి ముదిరాజ్ జాతి సంక్షేమానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, ఎస్ బి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ అంబాటి ప్రభాకర్, కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్, చేగూర్ మాజీ పిఏసిఎస్ చైర్మన్ మామిళ్ల విట్టల్,గూడూరు సురేష్ ముదిరాజ్, పంతులు నరసింహ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవికుమార్ గుప్తా, శేఖర్ గుప్తా, కాజు, మెడికల్ షాప్ కోర్ర రవి నాయక్, ఆంజనేయులు, ముదిరాజ్ సంఘం కన్వీనర్ మంగ వెంకటేష్,శ్రీధర్ వర్మ, బాల్రాజ్,రాజు,ప్రేమ్ కుమార్,అధ్యక్షులు గోడుగు శేఖర్,ఉప అధ్యక్షులు గొడుగు రవి ముదిరాజ్,శేఖర్,చిన్న ముదిరాజ్,కిషోర్ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్,ప్రశాంత్ ముదిరాజ్,గంటెల కృష్ణ, గొడుగు రాములు,గొడుగు పెంటయ్య,రమేష్,వై బాబు ముదిరాజ్,సతీష్, ప్రశాంత్,రాజు,గణేష్,రవి, గడ్డమీద సాయిలు,మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కవ్వగూడలో మహిళ అదృశ్యం

- మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు




రాజేంద్రనగర్, మే 28(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని కవ్వగూడ గ్రామంలో ఓ వివాహిత మహిళ అదృశ్యం కావడం మిస్టరీగా మారింది. మూడు రోజులుగా తన భార్య జ్యోతి కనిపించడం లేదంటూ ఆమె భర్త రవి శంషాబాద్ పోలీసులను ఆశ్రయించడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు. శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... శంషాబాద్ మండలంలోని కవ్వగూడ గ్రామానికి చెందిన మెట్టు రవి , మెట్టు జ్యోతి ఇద్దరూ భార్యాభర్తలు. అయితే ఈనెల 24వ తేదీన రవి పని కోసం శంషాబాద్ లోని బట్టల దుకాణానికి వెళ్ళాడు. అదే రోజు రాత్రి వెళ్లిన పని ముగించుకొని ఇంటికి చేరుకున్న రవి తన భార్య జ్యోతి కనిపించకపోవడంతో కంగారుపడ్డాడు. ఈ మేరకు భార్య జ్యోతి కోసం గత మూడు రోజులుగా బంధువులు, ఇతర స్నేహితుల ఇళ్లల్లో వెతికిన రవి.... ఫలితం లేకపోవడంతో బుధవారం నాడు శంషాబాద్ రూరల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో జ్యోతి భర్త మెట్టు రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు. తప్పిపోయిన జ్యోతి 4.8 అడుగుల ఎత్తు చామన చాయ రంగు కలిగి ఉంటుందని ఆయన వెల్లడించారు. ఇంటి నుండి బయటకు వెళ్ళిన సమయంలో బూడిద రంగు చీర ధరించి ఉన్నట్లు చెప్పారు. జ్యోతి తెలుగు భాష మాట్లాడుతుందని తెలిపిన సీఐ నరేందర్ రెడ్డి.... జ్యోతి గూర్చి ఏదైనా సమాచారం తెలిస్తే శంషాబాద్ రూరల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి, సంక్షేమ వధకాలు - తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభం



మొయినాబాద్,28(నగర నిజం):కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జీ భీమ్భరత్లు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నక్కలపల్లి, ఎత్ మార్వల్లి, తోల కట్ట గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరీసతీష్, భీమ్భరత్లు పాల్గొని భూమి పూజ నిర్వహించి నక్కలపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం పేదల వథకం అని పేర్కొన్నారు. ప్రభుత్వం పేదల పక్షంలో నిలవడి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం పేదలకు వరంలాంటిదన్నారు. ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు ఐదు లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పిల్లర్లు మొదట లక్షరూపాయలు, ఆతరువాత లక్ష, ఆతరువాత రెండు లక్షలు చివరగా లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షలు అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ పేరుతో ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగడం లేదని ఆ పార్టీల నాయకులు విమర్శించకుండా పేదలు ఇండ్లు నిర్మించుకునేలా కృషి చేయాలన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుంటే ఓర్వలేక ఆయా పార్టీలు విమర్శలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా అభివృద్ధి కోసం ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వంతో సహకరించానలి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానయ్య, కాంగ్రెస్ నాయకులు నిరంజన్డ్, సత్యనారాయణ, సర్దార్నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బ్యాగర్ సత్తయ్య పెళ్లిరోజు వేడుకలు సందర్భంగా సన్మానించిన మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా



షాద్నగర్ ప్రతినిధి మే 28 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని గూడూరు మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్త ఆధ్వర్యంలో ఈరోజు మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య పెళ్లిరోజు సందర్భంగా పూలమాలలతో శాలువలతో ఘనంగా సన్మానించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా ఈ కార్యక్రమంలో చేగూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ పద్మారావు, గూడూరు మాజీ వార్డు నెంబర్ పెండ్లిమడుగు లింగం గౌడ్, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE